# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

<u>పత్రికా ప్రకటన.</u> తేదీ.<u>24.10.2025.</u>

**పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి చేతుల మీదుగా హోంగార్డ్స్ లకు హెల్మెట్స్ అందజేత**

**పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా హోంగార్డ్స్ లకు హెల్మెట్స్ లను అందించిన AAP SAB KI AWAAZ స్వచ్ఛంద సంస్థ**

దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారి త్యాగనిరతికి చిహ్నంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌ|| డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా, ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు **ది. 21.10.2025వ** తేదీ నుండి **ది.31.10.2025వ** తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఓపెన్ హౌస్ మొదలైన వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది.

పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాలలో భాగంగా AAP SAB KI AWAAZ స్వచ్ఛంద సంస్థ వారు వారు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలలో భాగంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్స్ లకు 120 హెల్మెట్స్ లను అందించాలని నిర్ణయించుకున్నారు.

ఈ నేపథ్యంలో ఈ రోజు పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి చేతుల మీదుగా AAP SAB KI AWAAZ స్వచ్ఛంద సంస్థ వారు హోంగార్డ్స్ లకు హెల్మెట్స్ లను అందించారు.

అనంతరం హోంగార్డ్స్ లకు హెల్మెట్స్ లను అందించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను అధికారులు సత్కరించారు.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ....

ఎంతోమంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారినపడి మరణిస్తున్నారు. వారిలో ఎక్కువగా హెల్మెట్ లేకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయని వాహనదారులకు హెల్మెట్ ఉపయోగాలపై పల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో మీరు కూడా హోంగార్డ్స్ లకు హెల్మెట్స్ లను అందించడం చాలా సంతోషం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితోపాటు, అడ్మిన్ డి.సి.పి.శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, హోంగార్డ్స్ కమాండెంట్ శ్రీ టి. ఆనందబాబు గారు, ఏ.ఆర్.ఏ.డి.సి.పి. శ్రీ కె కోటేశ్వర రావు గారు, హోంగార్డ్స్ డి.ఎస్.పి. శ్రీ ఎన్.వి. రమణ గారు, హోంగార్డ్స్ ఆర్.ఐ. శ్రీ సుధాకర రెడ్డి గారు, AAP SAB KI AWAAZ స్వచ్ఛంద సంస్థ ప్రెసిడెంట్ వి.శివ కుమార్ గారు, సెక్రటరీ శ్రీ బి కిరణ్ కుమార్ గారు, శ్రీ కె ఈశ్వర రావు గారు, డా. రాధా మాధవి గారు, హోంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

* * *